
సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం । 17 । ఫిబ్రవరి । 2023



64.556 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో గురువారం నాటికి 64.556 టీఎంసీలు ఉన్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి 1,027 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.58,170
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,196
3 శాతం జీఎస్టీతో	రూ.5,352
సవర (8 గ్రా)	రూ.42,816

గరిష్టం/కనిష్టం
32.2 /22.5

వాతావరణం

గురువారం గాలిలో 63 శాతం తేమ ఉంది. శుక్రవారం చలితో కూడిన పొడి వాతావరణం ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

ఎస్సై రాతపరీక్షకు ముమ్మరంగా ఏర్పాట్లు

• ఎస్పీ సీహెచ్ విజయారావు



నెల్లూరు (క్రైమ్): ఈనెల 19వ తేదీన ఎస్సై ప్రిలిమినరీ రాతపరీక్ష నిర్వహణ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ సీహెచ్ విజయారావు తెలిపారు. నెల్లూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆయన వివరాలు వెల్లడించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలని, నిర్దీత సమయానికి నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఒరిజనల్ హాల్‌టికెట్లతోపాటు ఒరిజినల్ ఫొటో గుర్తింపుకార్డు విధిగా వెంట తెచ్చుకోవాలన్నారు. బ్లాక్, బ్లూ బాల్‌పాయింట్ పెన్‌లు మాత్రమే తీసుకురావాలన్నారు. ఎలక్ట్రానిక్ వాచ్‌లు, సెల్‌ఫోన్లు, ఇతర వస్తువులను అనుమతించబోమని చెప్పారు. అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారితో భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి కేంద్రం వద్ద సీఐ, ఎస్సై స్థాయి అధికారులు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తారన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరూ గుంపులు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసివేయాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అధికారులు చూడాలన్నారు. అభ్యర్థుల కోసం బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరామన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

డిగ్రీ పరీక్షల్లో నలుగురు విద్యార్థుల డిబార్

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో గురువారం నిర్వహించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో నలుగురు విద్యార్థులను డిబార్ చేశారని వర్సిటీ పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 9,040 మందికి గానూ 8,142 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. నెల్లూరులోని రావూస్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, జగన్స్, వీఆర్ ఐఏఎస్ కళాశాలలో ఒక్కో విద్యార్థి డిబార్ అయ్యారని తెలియజేశారు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు..

• పోలీస్‌స్టేషన్ల పరిధిలో బైండోవర్లు

నెల్లూరు(క్రైమ్): ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎస్పీ సీహెచ్ విజయారావు పటిష్ట చర్యలు తీసుకున్నారు. పాతనేరస్తులు, నేరాలకు పాల్పడే వ్యక్తులను బైండోవర్ చేయాలని, జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు పెట్టి తనిఖీలు ముమ్మరం చేయాలని, ఆయుధాలను డిపాజిట్ చేసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. దీంతో జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు సుమారు 100 మందిని బైండోవర్ చేసినట్లు తెలిసింది. వ్యక్తిగత ఆయుధాలు కలిగిన వారికి, బ్యాంకులు, ఇతర వ్యాపార సంస్థలకు నోటీసులు జారీచేస్తున్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. నెల్లూరు నగరంలో బైండోవర్ల ప్రక్రియ జరుగుతోంది. పాతనేరస్తుల కదలికలపై నిఘా పెంచారు. ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే జైలు ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు.

ప్రాక్టికల్ పరీక్షలు పక్కాగా జరిగేలా చర్యలు

• ఆర్ఐఓ వరప్రసాద్‌రావు

నెల్లూరు(టౌన్): ఈనెల 20వ తేదీ నుంచి ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు పక్కాగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఆర్ఐఓ వరప్రసాద్‌రావు తెలిపారు. నెల్లూరులోని డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలో కళాశాలల ప్రిన్సిపల్స్‌తో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో డీవీఈఓ మధుబాబు, డీఈసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మూడు యూనిట్లలో విద్యుదుత్పత్తి

ముత్తుకూరు: నేలటూరులో ఉన్న శ్రీదామోదరం సంజీవయ్య ఏపీ జెన్‌కో ప్రాజెక్టులో మూడు యూనిట్ల నుంచి విద్యుదుత్పత్తి జరుగుతోందని ప్రాజెక్టు ఇంజినీర్లు గురువారం తెలిపారు. ఇందులో భాగంగా ఒకటో యూనిట్లో 360 మెగావాట్లు, రెండో యూనిట్లో 350 మెగావాట్లు, మూడో యూనిట్లో 520 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతోందని వెల్లడించారు.

మత్స్య సంపద మురిపిస్తోంది



చేపలను మార్కెట్‌కు తరలిస్తున్న దృశ్యం (ఫైల్)

నూట పది కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగిన జిల్లా మత్స్య సంపదలో గణనీయ ఆదాయం సాధిస్తూ పురోగమిస్తోంది. జిల్లాలో సహజ సిద్ధంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్లలో వివిధ రకాలైన చేపలు పెరుగుతుంటాయి. వాటిని కొన్ని పేద కుటుంబాలు పట్టుకుని జీవనం సాగిస్తుంటాయి. ఇక సముద్ర తీరంలో ఉన్న 98 మత్స్యకార గ్రామాల ప్రజలు ప్రధానంగా పడవలు, బోట్ల ద్వారా సముద్రంలోకి వెళ్లి రోజుల తరబడి అక్కడే ఉండి చేపలు, రొయ్యలు వేటాడి తీసుకొస్తుంటారు. వాటిని వ్యాపారులకు విక్రయించి ఆదాయం పొందుతుంటారు. ఇవే కాక జిల్లాలో సుమారు 32 వేల ఎకరాల్లో ఆక్వా సాగవుతోంది. బ్రాకిష్ వాటర్‌లో సాగుచేసే చెరువుల నుంచి ఏడాదికి దాదాపు 90 వేల టన్నుల రొయ్యలు పట్టుబడుతున్నాయి. ఇవన్నీ జిల్లా నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి.

– సాక్షి, నెల్లూరు డెస్క్



- ఏటా 3.50 లక్షల టన్నుల దిగుబడి
- 32 వేల ఎకరాల్లో ఆక్వా చెరువులు
- 110 కిలోమీటర్ల సముద్ర తీరం
- ఆక్వా రైతులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రోత్సాహం

జిల్లాలో అధికారికంగా సుమారు 8 వేల ఎకరాల్లో చేపల చెరువులున్నాయి. అనధికారికంగా ఇది ఇంకా ఎక్కువే ఉంటాయని సమాచారం. వీటిలో ఏటా దాదాపు రెండు లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం టన్ను చేపల ధర రూ.1.50 లక్షలు ఉంది. ఈ లెక్క ప్రకారం వాటి విలువ రూ.3,000 కోట్లు. పట్టుబడిన చేపల్లో కొంత జిల్లాలో వినియోగం అవుతుండగా, ఎక్కువ సరుకు ఇతర రాష్ట్రాలకు, పొరుగు జిల్లాలకు ఎగుమతి అవుతోంది. ఇవి కాకుండా జిల్లాలో సహజసిద్ధంగా ఏర్పడిన సాగునీటి చెరువులు, కాలువలు, నదుల్లో కూడా మత్స్యసంపద దొరుకుతోంది.

ఎగుమతుల్లో జిల్లాకు నాలుగో స్థానం

భారీగా రొయ్యల చెరువులు

జిల్లాలో దాదాపు 24 వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు ఉన్నాయి. వీటిలో 80 శాతం బ్రాకిష్ వాటర్ (సెలెనిటీ తగినంతగా ఉన్నవి) చెరువులే. రొయ్యల ఉత్పత్తి జిల్లాలో ఏటా లక్ష టన్నులకు పైగానే ఉంటోంది. ఇందులో 90 వేల టన్నులు రాష్ట్రం నుంచి దేశంలోని పలు ప్రాంతాలతోపాటు విదేశాలకు కూడా ఎగుమతి అవుతోంది. ప్రస్తుతం టన్ను రొయ్యల ధర రూ.2.50 లక్షల వరకు ఉంది. ఈ ప్రకారం లెక్కిస్తే జిల్లాలో ఉత్పత్తి అవుతున్న రొయ్యల విలువ రూ.2,500 కోట్లు. ఆదాయం భారీగా ఉండటంతో రైతులు కూడా ఎక్కువమంది రొయ్యలు సాగుకే మొగ్గుచూపుతున్నారు.

ఎగుమతులు ఎక్కడెక్కడికి..

బ్రాకిష్ వాటర్‌లో పెంచే రొయ్యలతోపాటు సముద్ర చేపలు ఎక్కువ భాగం జిల్లా నుంచి కృష్ణపట్నం పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. కొంత వరకు చెన్నై, ముంబై, కోల్‌కతా, కొచ్చి, గుజరాత్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయంటే జిల్లాలో సముద్ర ఉత్పత్తులు ఎంత మేరకు లభిస్తున్నాయో అర్థమవుతుంది. శీతలీకరణ వాహనాల (ఇన్‌సులేటెడ్ వెహికల్స్) ద్వారా కూడా రోడ్డు మార్గాన పొరుగు రాష్ట్రాలకు చేపలు, రొయ్యలను పంపుతున్నారు. ఆక్వా ఉత్పత్తులలో జిల్లా గణనీయ ప్రగతి సాధిస్తోందని అధికారులు వివరించే లెక్కలు తెలియజేస్తున్నాయి.

ఉపాధి అవకాశాలు

జిల్లాలో 9 తీర ప్రాంత మండలాల్లో 98 మత్స్యకార గ్రామాలున్నాయి. వాటిలో 1,98,000 మంది జనాభా ఉన్నారు. వీరంతా సముద్రంలో చేపలు, రొయ్యలు వేటాడి బతుకుతున్నారు. కుటుంబంలోని మగవారు సముద్రంలోకి వేటకు వెళతారు. ఒక్కోసారి చేపలు పట్టడానికి వారం రోజులు కూడా పట్టవచ్చు. అందుకే వేటకు వెళ్లే ముందు తగినంత ఆహారం కూడా తమతోపాటు తీసుకెళ్తారు. వేటాడి తెచ్చిన మత్స్యసంపదను వీరు వ్యాపారులకు విక్రయించి తమ కుటుంబాలను పోషించుకుంటారు.

జిల్లా స్థానం ఇదీ

ఆక్వా ఉత్పత్తుల్లో జిల్లా ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉంది. సముద్రంలో, ఆక్వా చెరువుల్లోనే కాకుండా నదులు, కాలువలు, సాగునీటి చెరువులు తదితర వాటితో కలిపి జిల్లాలో ఏటా 3.50 లక్షల టన్నుల మత్స్య సంపద దొరుకుతోంది. ఇంత కంటే ఎక్కువ సంపదతో ముందు వరుసలో ఉమ్మడి కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలున్నాయి. ప్రభుత్వ పరంగా ఆక్వా రంగానికి విద్యుత్ సబ్సిడీ ఇస్తుండటం, రైతులకు నాణ్యమైన ఫీడ్, సీడ్ సరఫరా చేస్తుండటంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో చేపల ఉత్పత్తి వివరాలు



సంవత్సరం	ఉత్పత్తి (టన్నుల్లో)
2019-20	1,93,500
2020-21	2,27,392
2021-22	2,21,384

రొయ్యల ఉత్పత్తి వివరాలు



సంవత్సరం	ఉత్పత్తి (టన్నుల్లో)
2019-20	86,000
2020-21	86,900
2021-22	1,06,000

ఆక్వా రైతులకు ప్రభుత్వ సహకారం



ఆక్వా సాగు రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విద్యుత్‌ను అందిస్తోంది. చేపలు, రొయ్యలకు ఫీడ్ కూడా నాణ్యమైనది అందించేలా శాఖా పరంగా చర్యలు తీసుకుంది. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా రాష్ట్రానికి ఏటా సుమారు రూ.2,500 కోట్ల ఆదాయం వస్తోంది. ఇందుకు జిల్లా రైతులూ తమవంతుగా తోడ్పాటు అందిస్తున్నారు. సాగును ఇంకా ప్రోత్సహించేందుకు ప్రభుత్వపరంగా అన్నివిధాలుగా రైతులకు తోడ్పాటు అందిస్తున్నాం.

– నాగేశ్వరరావు, మత్స్యశాఖ జేడీ

రూ.1.50కే యూనిట్ విద్యుత్



గతంలో ఆక్వా సాగుకు యూనిట్ ధర రూ.4.86 ఉండేది. అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.2కే విద్యుత్‌ను అందిస్తామని చెప్పడంతో అధికారంలో ఉన్న చంద్రబాబు రూ.2కు యూనిట్ కరెంట్ ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రస్తుతం ఆక్వా జోన్‌లోని రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తోంది.

– ఫణీంద్రనాయుడు, ఆక్వారైతు, గంగపట్నం

సబ్సిడీతో రైతులకు ఊరట



రొయ్యల చెరువులకు ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్ సబ్సిడీ వల్ల లాభం పొందుతున్నాం. నేను పది రొయ్యల చెరువులు సాగు చేస్తున్నా. ఈ ఏడాది మొత్తం చూస్తే మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఏడాదికి మూడుసార్లు సాగు జరుగుతుంది. గతేడాది మేలో వేసిన ప్పుడు రొయ్యల రేటు బాగుంది. 100 కౌంట్ రూ.280, 70 కౌంట్ రూ.340 వరకు పలికింది. సెప్టెంబర్‌లో రేటు భారీగా తగ్గి 100 కౌంట్ రూ.160 పలికింది. ఈ సమయంలో నష్టపోయాం. ప్రస్తుతం 100 కౌంట్ రూ.240 పలుకుతోంది. ప్రభుత్వం విద్యుత్‌పై యూనిట్‌కు రూ.1.50 పైసలు సబ్సిడీ ఇస్తుండటంతో నష్టపోయే పరిస్థితి లేదు.

– ఆవుల సోమయ్య, పెదపట్టుపుపాళెం, రొయ్యల సాగు రైతు

గెలుపే లక్ష్యం.. జోరుగా ప్రచారం

- జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి
- ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం
- పలువురికి బాధ్యతల అప్పగింత



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం నెలకొంది. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలోని అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మూడు జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. దీంతో ఆయా జిల్లాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. గెలుపే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలకు ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. దీంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు. వన్‌సైడ్ వార్‌గా మార్చేందుకు ప్రత్యేక వ్యూహం రచిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సమరం కీలక దశకు చేరుకుంది. ఎన్నికల కమిషన్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి (గ్రాడ్యుయేట్), పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి (ఉపాధ్యాయ)ని ఈనెల 13వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేలకు పరిచయం చేసి గెలుపు దిశగా కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. దీంతో ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా వైఎస్సార్‌సీపీ బాధ్యులు, రీజనల్ కో–ఆర్డినేటర్లు ఎన్నికల సమరంలో నిమగ్నమయ్యారు. మండలానికి పది మంది బాధ్యులను నియమించారు. వీరు ఓటర్లను కలిసి మద్దతు కూడగడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో వందమంది ఓటర్లకు ఒకరు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఇలా ఎవరికి వారు పని విభజన చేసుకుని అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారు. అలాగే మండల స్థాయిలో మండలాధ్యక్షులు, జెడ్పీటీసీలు, పంచాయతీ స్థాయిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందరూ అభ్యర్థుల విజయానికి కృషిచేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనుండడంతో ఈ ఎన్నికలను వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

ఎల్‌సీకి టీడీపీ మద్దతు

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఎల్‌సీ రమణారెడ్డికి టీడీపీ మద్దతు ప్రకటించింది.

మొదలైన నామినేషన్ల పర్వం

- గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ
- టీచర్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్‌కు ఒక్కో నామినేషన్ దాఖలు



నోటిఫికేషన్‌ను విడుదల చేసిన ఎన్నికల అధికారి, చిత్తూరు కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు కలెక్టరేట్: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల (తూర్పు రాయలసీమ) ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదలైంది. చిత్తూరులోని కలెక్టరేట్‌లో గురువారం గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ పత్రాలు అభ్యర్థి లేదా ప్రతిపాదకులు ఈనెల 23వ తేదీలోపు (ప్రభుత్వ సెలవు రోజు కాకుండా) దాఖలు చేయొచ్చన్నారు. చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో పత్రాలను పొందొచ్చన్నారు. రిటర్నింగ్ అధికారి (కలెక్టర్) ఛాంబర్ వద్ద లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి (డీఆర్వో) వద్ద వాటిని ఇవ్వాలని సూచించారు. 24న ఉదయం 11 గంటలకు నామినేషన్లను పరిశీలిస్తామని చెప్పారు. ఉపసంహరణ నోటీసును అభ్యర్థి లేదా ప్రతిపాదకుడు రాతపూర్వకంగా 27న మధ్యాహ్నం 3 గంటల్లోపు అందజేయాలన్నారు. అదేరోజు ఉపసంహరణకు అవకాశం ఉంటుందని తెలిపారు. మార్చి 13న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని వెల్లడించారు.

తొలిరోజు రెండు నామినేషన్ల దాఖలు


తొలిరోజు నామినేషన్ల సందడి మొదలైంది. టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి చిత్తూరు నగరానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరామమూర్తి స్వతంత్ర్య అభ్యర్థిగా, గ్రాడ్యుయేట్ స్థానానికి టీడీపీ బలపరిచిన నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన శ్రీకాంత్ చౌదరి నామినేషన్ పత్రాలు ఆర్వోకు అందజేశారు.

కొనసాగుతున్న సీఐడీ విచారణ

నెల్లూరు(క్రైమ్): వెంకటాచలం మండలంలోని చెముడుగుంటలో ఉన్న జిల్లా కేంద్ర కారాగారంలో ఓ ఖైదీ ఇచ్చిన ఫిర్యాదుపై నెల్లూరు సీఐడీ అధికారులు లోతైన విచారణ చేస్తున్నారు. గతంలో కారాగార సూపరింటెండెంట్ తన పట్ల అమానుషంగా వ్యవహరించాడని ఆరోపిస్తూ జీవితఖైదు అనుభవిస్తున్న వెంకటేశ్వర్లు సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో సీఐడీ డీఎస్పీ వీఎస్ రాంబాబు నేతృత్వంలో సీఐ, సిబ్బంది రెండు రోజులుగా విచారణ చేస్తున్నారు. ఖైదీల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా వెంకటేశ్వర్లు సదరు సూపరింటెండెంట్ వ్యవహారశైలిపై ఇప్పటికే న్యాయసేవాధికార అధికారులతోపాటు జైళ్ల శాఖ ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు చేశాడు. వాటిపై విచారణ జరిపి ఆరోపణలు నిరాధారమని కొట్టేశారన్న ప్రచారం జరుగుతోంది. సదరు సూపరింటెండెంట్ ఇక్కడ పనిచేస్తున్న సమయంలో ప్రతి నెలా న్యాయసేవాధికార అధికారులు జైలును సందర్శించి ఖైదీల సమస్యలను, వారికందుతున్న సౌకర్యాలు తదితరాలను స్వయంగా తెలుసుకునేవారు. ఆ సమయంలో సదరు ఖైదీ ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, సూపరింటెండెంట్ బదిలీపై వెళ్లిన అనంతరమే చేసినట్లు చెబుతున్నారు. సీఐడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురానున్నారు.

‘స్థానిక’ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ఆరంభం

- నోటిఫికేషన్ విడుదల
- ఐదు డివిజన్లలో పోలింగ్ కేంద్రాలు



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల కోటాకు సంబంధించిన ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈనెల 16 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లను కలెక్టరేట్‌లో స్వీకరిస్తారు. పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు నామినేషన్ పత్రాల నమూనాలను జాయింట్ కలెక్టర్ లేదా జిల్లా రెవెన్యూ అధికారి నుంచి పొందవచ్చు. ఆయా తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థితోపాటు నలుగురిని మాత్రమే ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) వద్దకు అనుమతిస్తారు. మూడు కంటే ఎక్కువ కార్లను అనుమతించరు. ఆర్వో కార్యాలయానికి వంద మీటర్ల పరిధిలో పోలీసు బందోబస్తు ఉంటుంది. ఈ పరిధిలో అభ్యర్థి, మరో నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

24న పరిశీలన

నామనేషన్లను ఈనెల 24వ తేదీన పరిశీలిస్తారు. వాటి ఉప సంహరణకు ఈనెల 27వ తేదీ వరకు గడువు ఉంటుంది. మార్చి 13న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. 16న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ 21వ తేదీ నాటికి పూర్తవుతుంది.

సిబ్బందికి శిక్షణ

ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు సిబ్బందికి శిక్షణ అందిస్తారు. ఉమ్మడి జిల్లాలో ఐదు డివిజన్లలో 763 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన పోలీసు బందోబస్తు, ఇతర సిబ్బంది నియామకాల కోసం ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. నోడల్ అధికారులను నియమిస్తూ కలెక్టర్ చక్రధర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఐదు డివిజన్ల ప్రధాన కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించారు.



కేంద్రం	ఓటర్ల సంఖ్య
ఆత్మకూరు	140
కావలి	110
నెల్లూరు	265
గూడూరు	133
సూళ్లూరుపేట	115

అభ్యర్థి, ప్రతిపాదకుడైనా నామినేషన్ వేయొచ్చు

• రిటర్నింగ్ అధికారి జేసీ కూర్మనాథ్



నెల్లూరు(అర్బన్): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థి లేదా అతని ప్రతిపాదకుడు ఈనెల 23వ తేదీ వరకు నామినేషన్ పత్రాలు అందజేయొచ్చని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తెలిపారు. గురువారం ఆయన నెల్లూరులో విలేకరులతో మాట్లాడారు. సాధారణ సెలవురోజు కాకుండా మిగిలిన రోజుల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల మధ్య కలెక్టర్ కార్యాలయంలో (జేసీ ఛాంబర్‌లో) రిటర్నింగ్ అధికారికి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డీఆర్వో వెంకటనారాయణమ్మకు పత్రాలను ఇవ్వొచ్చన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థి లేదా అభ్యర్థి చేత రాతపూర్వకంగా అందజేసేందుకు అధికారం పొందిన అతని ప్రతిపాదకుడు, లేదా అభ్యర్థి ఎన్నికల ఏజెంట్ తమ నామినేషన్‌ను ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల్లోపు ఉప సంహరించుకునేందుకు అవకాశం ఉందన్నారు.

జూనియర్ సివిల్ జడ్జీల బదిలీలు

నెల్లూరు(లీగల్): జిల్లా వ్యాప్తంగా జూనియర్ సివిల్ జడ్జీలను బదిలీ చేస్తూ.. నూతనంగా జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికైన వారికి నియామకాల ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు గురువారం ఇచ్చింది. నూతనంగా జూనియర్ సివిల్ జడ్జీగా ఎంపికైన నెల్లూరుకు చెందిన నారంరెడ్డి నిఖిల్‌రెడ్డిని కందుకూరు అదనపు జూనియర్ సివిల్ జడ్జీగా కందుకూరు అదనపు జూనియర్ సివిల్ జడ్జీగా ఉన్న పెళ్లకూరు పూర్ణిమాదేవిని కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీగా నియమించారు. నెల్లూరుకు చెందిన జోరేపల్లి కృష్ణ ప్రియచంద్ర చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి అదనపు జూనియర్ సివిల్ జడ్జీగా, శ్రీకాళహస్తికి చెందిన పలమంగళం వినోద్ నెల్లూరు రైల్వే కోర్టు స్పెషల్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. కావలి అడిషనల్ మేజిస్ట్రేట్‌గా ఉన్న ఎల్.అన్నపూర్ణశ్రీని విజయవాడ ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జీగా బదిలీ చేశారు. నూతనంగా నియామకమైన న్యాయమూర్తులు మార్చి ఒకటో తేదీలోగా రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

సోమశిల : రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. సోమశిల జలాశయాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, ఓబులేసు, హరినాథ్‌రెడ్డి, ఈశ్వరయ్యలతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 13 నుంచి రాష్ట్రంలోని జలాశయాలను తమ బృందంతో కలిసి పరిశీలిస్తున్నామన్నారు. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలోని ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్నారు. పూర్తి నివేదికను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, కేంద్ర జలవనరుల శాఖకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు రామాంజనేయులు, ఆవుల శేఖర్, పెంచలయ్య, దామా అంకయ్య, మురళీ, ఎం.మధు తదితరులు పాల్గొన్నారు.

కసుమూరు దర్గాలో ఎంపీ ప్రార్థనలు



దర్గాలో ఎంపీ బీద మస్తాన్‌రావు

వెంకటాచలం : మండలంలోని కసుమూరు మస్తాన్‌వలీ దర్గాను రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు గురువారం దర్శించుకున్నారు. దర్గాకు విచ్చేసిన బీద మస్తాన్ రావుకు ముజావర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, మొదటి అంతస్థు, ఎ.పి.యస్.ఎఫ్.సి. బిల్డింగ్
ఎ.కే.నగర్, నెల్లూరు- 524 004 ఫోన్: 0861-2329730

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ వారి ప్రభుత్వం వారి ప్రకటన నెం.S.O.1533(E) తేది: 14 సెప్టెంబర్, 2006 మరియు దాని తదుపరి సవరణలో పేర్కొన్న విధముగా మెస్సర్స్ సబ్ లైమ్ మైకా ఎక్స్‌పోర్ట్స్ వారు రూ. 50.0 లక్షల పెట్టుబడితో సర్వే నెం. 499/P,500, 501/P & 502/P తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని 7.0 హెక్టార్ల లీజ్ స్థలములో మైకా, క్వార్ట్జ్ మరియు ఫెల్డ్‌స్పార్ మైనింగ్ ప్రతిపాదనకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ వివరములు దిగువ పేర్కొనబడినవి.

1.	కంపెనీ పేరు చిరునామా	మెస్సర్స్ సబ్ లైమ్ మైకా ఎక్స్‌పోర్ట్స్ శ్రీ చెరుకూరు సుందర్ ప్రణయ్ రెడ్డి, మేనేజింగ్ పార్ట్‌నర్ సర్వే నెం.5,6 & 7, నేలటూరు గ్రామం, గూడూరు మండలం, పిన్ కోడ్-524101, తిరుపతి జిల్లా
2.	ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రదేశం మరియు సర్వే నెం.	సర్వే నెం. 499/P,500, 501/P & 502/P , తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
3.	భూమి విస్తీర్ణం	7.0 హెక్టార్లు
4.	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి పేరు చిరునామా ఫోన్ నెం.	శ్రీ చెరుకూరు సుందర్ ప్రణయ్ రెడ్డి, మేనేజింగ్ పార్ట్‌నర్ సర్వే నెం. 5,6 & 7, నేలటూరు గ్రామం, గూడూరు మండలం పిన్ కోడ్-524101, తిరుపతి జిల్లా. ఫోన్ నెం. 9908953521
5.	ప్రాజెక్ట్ వ్యయం	రూ. 50.0 లక్షలు
6.	ఉత్పత్తి వివరములు మరియు సామర్థ్యం	మైకా, క్వార్ట్జ్ మరియు ఫెల్డ్‌స్పార్ మైనింగ్ -31,528 టన్నులు/సంవత్సరంకు
7.	బహిరంగ విచారణ తేది/ సమయం	తేది : 18.03.2023 సమయం: ఉదయం 11.30 గం॥, ప్రదేశం: ప్రతిపాదిత ప్రాజెక్ట్ సమీపంలో, సర్వే నెం: 499/P,500, 501/P & 502/P, తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా.
8.	ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక మరియు సంక్షిప్త సారాంశ నివేదికలు ప్రజల పరిశీలనార్థం ఈ క్రింది పేర్కొనబడిన పేర్కొనబడిన కార్యాలయంలో అందుబాటులో ఉంచడమైనది.	
	1. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	2. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	3. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	4. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎ.కె.నగర్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	5 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ వారి కార్యాలయం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, విజయవాడ-520010	
	6. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, సన్ రైజ్ హాస్పిటల్ దగ్గర, పుష్ప హోటల్ సెంటర్, చలమలవారి వీధి, కస్తూరిబాయిపేట, విజయవాడ-520010.	
	7. జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, జోనల్ ఆఫీస్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్లాట్ నెం. 41, గురునానక్ రోడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ- 420008	
	8. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, మొదటి అంతస్థు, ఎ.పి.యస్.ఎఫ్.సి బిల్డింగ్, ఎ.కె.నగర్, నెల్లూరు-524004	
	9.తహసీల్దార్ వారి కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.	
	10. మండల ప్రజా కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.	
	11. పంచాయితీ సెక్రటరీ వారి కార్యాలయం, తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	

కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి మరియు దాని తదుపరి సవరణలో పెర్కొనబడిన విధంగా ఈ ప్రతిపాదిత కార్యకలాపాలవలన స్థానభ్రంశం చెందువారు, పర్యావరణ పరంగా ఇబ్బందులు ఎదుర్కొనువారు తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు లేక అభ్యంతరములు ఈ ప్రకటన వెలువడిన 30 రోజుల లోపు లిఖిత పూర్వకముగా క్రింద సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది మరియు పైన పేర్కొనబడిన వేదిక, తేది, సమయము నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణలో స్వయంగా పాల్గొని తమ అభిప్రాయములను తెలియచేయవచ్చును.

ప్రదేశం : నెల్లూరు
తేది : 16.02.2023

సం.//- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాయలం , నెల్లూరు.

లోకేశ్ పాదయాత్ర అట్టర్ ఫ్లాప్

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



వృద్ధురాలికి సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు : రాష్ట్రంలో జరుగుతున్న లోకేశ్ పాదయాత్ర అట్టర్ ఫ్లాప్ షోగా మిగిలిపోయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వరకవిపూడి పంచాయతీలో మిట్టపాళెం, కుమ్మరిపాళెం, శివరామపురం, అనంతపురం గ్రామాల్లో రెండో రోజు గురువారం మంత్రి కాకాణి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

జనాలు కరువై జోకేష్‌గా లోకేశ్

లోకేశ్ పాదయాత్రకు ఎవరూ రావడం లేదని, దీంతో అది జోకేష్ పాదయాత్రగా మారిపోయిందని మంత్రి కాకాణి అన్నారు. తన కుమారుడి భద్రత కోసం చంద్రబాబు 400 మంది వలంటీర్లను ఏర్పాటు చేశారని, జనాలు లేకపోవడంతో వారినే ప్రజలుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డబ్బులిచ్చి ఏర్పాటు చేసుకున్న వారు కూడా ఉండడం లేదని, పాదయాత్రలో కనీసం వంద మంది కూడా లేకపోవడం ఇందుకు నిదర్శనమన్నారు. వలంటీర్లు సైతం పాదయాత్రకు పంగనామాలు పెడుతున్నారంటే వారి పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, నాయకులు జి.విష్ణుమోహన్‌రెడ్డి, ఒ.సురేష్‌రెడ్డి, ఎం.సుబ్రహ్మణ్యం, కె.కృష్ణారెడ్డి, కె.సుమన్‌రెడ్డి, పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



విష్ణువర్ధన్ మృతదేహం

పెళ్లకూరు : మండలంలోని పెన్నేపల్లి గ్రామ సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద బుధవారం రాత్రి పెళ్లూరు విష్ణువర్ధన్(35) అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల సమాచారం మేరకు.. ఆత్మకూరు పట్టణం నారాయణరావుపేట ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ వరికోత యంత్రం ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. వారం రోజులుగా పెన్నెపల్లి ప్రాంతంలో పనులు చేసుకుంటున్నాడు. కుటుంబ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విష్ణువర్ధన్ మనస్తాపంతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై కృష్ణారెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య భవాని, కుమారులు వెంకటసాయికార్తీక్, కుందన్‌కుమార్ ఉన్నారు.

రైలు కింద పడి...

మనుబోలు : రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మనుబోలు రైల్వేస్టేషన్ సమీపంలో 143/3 కిలోమీటర్ వద్ద గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. సుమారు 40-45 ఏళ్ల వ్యక్తి విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న రైలు కింద పడి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహం సమీపంలో గులాబి రంగు చొక్కా ఆధారంగా మనుబోలు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించి కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఓటింగ్‌కు వారిని అనుమతించొద్దు

నెల్లూరు (అర్బన్) : పోలింగ్ కేంద్రాల్లో స్కానర్ ఏర్పాటు చేసి మద్యం సేవించిన వారిని ఓటింగ్‌కు అనుమతించరాదని మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.మస్తానయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో డీఆర్వో వెంకటనారాయణమ్మకు సంఘ కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

నెల్లూరు(లీగల్) : తాను సహజీవనం చేస్తున్న మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడనే అనుమానంతో ఓ వ్యక్తిని కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడని నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో కోర్టు నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానాను విధించింది. ఈ మేరకు నెల్లూరు ఐదో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.మాధురి గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. కలువాయికి చెందిన నిందితుడు హరి, మృతుడు శ్రావణ్‌కుమార్ స్నేహంగా ఉండేవారు. కాగా హరి సహజీవనం చేస్తున్న ఓ మహిళతో శ్రావణ్‌కుమార్ చనువుగా ఉండేవాడు. వారి నడుమ వివాహేతర సంబంధం ఉందన్న అనుమానం హరికి ఉండేది. కాగా శ్రావణ్‌కుమార్ నుంచి రూ.3 వేలను హరి అప్పుగా తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో వీరు డైమండ్ జూదానికి వెళ్లారు. శ్రావణ్‌కుమార్ నగదు పోగొట్టుకోవడంతో తనకు ఇవ్వాల్సిన రూ.3 వేల కోసం నిందితుడిని నిలదీశాడు. దీంతో అతను శ్రావణ్‌పై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో 2015 జనవరి 15న బహిర్భూమికి శ్రావణ్‌కుమార్‌తో కలిసి హరి రాత్రి 9 గంటల సమయంలో పొలాల్లోకి వెళ్లాడు. తన వెంట తెచ్చుకున్న కారపు పొడిని శ్రావణ్‌కుమార్ కళ్లల్లో చల్లి కత్తితో ఇష్టానుసారంగా పొడిచి హత్య చేశాడు. ఘటనపై మృతుడి తండ్రి సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలువాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడు హరిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో పైమేరకు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పీపీ జగదీష్ కేసు వాదించారు.

పొదలకూరు నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.50
సన్నవి : రూ.40
పండ్లు : రూ.15



తహసీల్దార్లకు వివరాలు తెలపాలి

నెల్లూరు (అర్బన్) : జిల్లాలో యలవ, పెరమళై కల్లార్ (తేవర్) కులాలకు చెందిన వారు సంబంధిత మండల తహసీల్దార్‌లను కలిసి ఆచార వ్యవహారాల గురించి 22లోపు తెలియజేయాలని జేసీ కూర్మనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆదేశాల మేరకు ఆ కులాలకు సంబంధించి అధ్యయనం చేస్తున్నామన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 100
లేయర్ (లైవ్)	: 75
బ్రాయిలర్ చికెన్	: 180
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 200
లేయర్ చికెన్	: 128

వెంటనే కావలెను
మేనేజర్లు - 2
PRO - 1
పర్సనల్ అసిస్టెంట్స్ - 2
డ్రైవర్లు - 2
వంట మనిషి - 2 (ఆడ-1 మగ-1)
పనిమనుషులు-2
76800 32459

సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను GOLDFIELDS
దిగువ తెలుపబడిన మండలాలలో
POWERTRAC ట్రాక్టర్స్ సేల్స్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
కోట ❖ చిల్లకూరు ❖ గూడూరు ❖ సైదాపురం ❖ మనుబోలు ❖ దక్కిలి ❖ బాలాయపల్లి ❖ రాపూరు ❖ వెంకటగిరి ❖ కొడవలూరు ❖ విడవలూరు ❖ బుచ్చిరెడ్డిపాళెం ❖ కోవూరు
ఆసక్తి కలవారు ఆఫీసు పనివేళలలో (9am - 7pm) ఇంటర్వ్యూకి హాజరు కాగలరు.
గోల్డ్‌ఫీల్డ్స్, తల్పగిరి కాలని, నెల్లూరు
సెల్: 98480 85679, 93943 82077

WANTED
Invites applications for the following positions for the next academic year 2023-24
Nursery Section : Play Class, LKG and UKG
We are looking for trained Montessori teachers having good communication skills and willing to work full time
Primary : 1st Class to 5th Class
Maths, English, Science, Telugu, Hindi
High School: Maths, Hindi, Telugu, Physics, English, Science
We are looking for trained teachers having good communication skills and willing to work full time.
Those who are willing to apply for the above positions drop your resume to : orchidnlr@gmail.com, sasvan2007@gmail.com.
Apply on or before 25-2-2023
You May visit the campus and handover your resume to Mr.Sudheer in Office: 9am to 6pm. If the resume is shortlisted you will be Called for a demonstration and personal interview .
RAMAKRISHNA'S ORCHID SCHOOL,
3rd lane Ramjeenagar, Nellore
for further clarifications if any call: 9392738832,
Management.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, మొదటి అంతస్థు, ఎ.పి.యస్.ఎఫ్.సి. బిల్డింగ్
ఎ.కే.నగర్, నెల్లూరు- 524 004 ఫోన్: 0861-2329730

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ వారి ప్రభుత్వం వారి ప్రకటన నెం.S.O.1533(E) తేది: 14 సెప్టెంబర్, 2006 మరియు దాని తదుపరి సవరణలో పేర్కొన్న విధముగా మెస్సర్స్ సబ్ లైమ్ మైకా ఎక్స్‌పోర్ట్స్ వారు రూ. 70.0 లక్షల పెట్టుబడితో సర్వే నెం. 295, 296, 490/A, 492 to 498, 508, 509/P & 510/P తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని 29.226 హెక్టార్ల లీజ్ స్థలములో మైకా, క్వార్ట్జ్ మరియు ఫెల్డ్‌స్పార్ మైనింగ్ ప్రతిపాదనకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ వివరములు దిగువ పేర్కొనబడినవి.

1.	కంపెనీ పేరు చిరునామా	మెస్సర్స్ సబ్ లైమ్ మైకా ఎక్స్‌పోర్ట్స్ శ్రీ చెరుకూరు సుందర్ ప్రణయ్ రెడ్డి, మేనేజింగ్ పార్ట్‌నర్ సర్వే నెం.5,6, 7, నేలటూరు గ్రామం, గూడూరు మండలం, పిన్ కోడ్-524101, తిరుపతి జిల్లా
2.	ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రదేశం మరియు సర్వే నెం.	సర్వే నెం. 295, 296, 490/A, 492 to 498, 508, 509/P & 510/P , తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
3.	భూమి విస్తీర్ణం	29.226 హెక్టార్లు
4.	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి పేరు చిరునామా ఫోన్ నెం.	శ్రీ చెరుకూరు సుందర్ ప్రణయ్ రెడ్డి, మేనేజింగ్ పార్ట్‌నర్ సర్వే నెం. 5,6 & 7, నేలటూరు గ్రామం, గూడూరు మండలం పిన్ కోడ్-524101, తిరుపతి జిల్లా. ఫోన్ నెం. 9908953521
5.	ప్రాజెక్ట్ వ్యయం	రూ. 70.0 లక్షలు
6.	ఉత్పత్తి వివరములు మరియు సామర్థ్యం	క్వార్ట్జ్ మైనింగ్ - 7,566 టన్నులు / సంవత్సరంకు ఫెల్డ్‌స్పార్ మైనింగ్ - 30,262 టన్నులు/సంవత్సరంకు మైకా మైనింగ్ - 6,052 టన్నులు/సంవత్సరంకు
7.	బహిరంగ విచారణ తేది/ సమయం	తేది : 18.03.2023 సమయం: ఉదయం 10.30 గం॥, ప్రదేశం: ప్రతిపాదిత ప్రాజెక్ట్ సమీపంలో, సర్వే నెం: 295,296,490/A,492 to 498,508,509/P & 510/P, తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా.
8.	ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక మరియు సంక్షిప్త సారాంశ నివేదికలు ప్రజల పరిశీలనార్థం ఈ క్రింది పేర్కొనబడిన పేర్కొనబడిన కార్యాలయంలో అందుబాటులో ఉంచడమైనది.	
	1. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	2. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	3. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	4. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎ.కె.నగర్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	5 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ వారి కార్యాలయం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, విజయవాడ-520010	
	6. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రధాన కార్యాలయం, సన్ రైజ్ హాస్పిటల్ దగ్గర, పుష్ప హోటల్ సెంటర్, చలమలవారి వీధి, కస్తూరిబాయిపేట, విజయవాడ-520010.	
	7. జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, జోనల్ ఆఫీస్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్లాట్ నెం. 41, గురునానక్ రోడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ- 420008	
	8. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, మొదటి అంతస్థు, ఎ.పి.యస్.ఎఫ్.సి బిల్డింగ్, ఎ.కె.నగర్, నెల్లూరు-524004	
	9.తహసీల్దార్ వారి కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.	
	10. మండల ప్రజా కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.	
	11. పంచాయితీ సెక్రటరీ వారి కార్యాలయం, తురిమెర్ల గ్రామం, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	

కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి మరియు దాని తదుపరి సవరణలో పెర్కొనబడిన విధంగా ఈ ప్రతిపాదిత కార్యకలాపాలవలన స్థానభ్రంశం చెందువారు, పర్యావరణ పరంగా ఇబ్బందులు ఎదుర్కొనువారు తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు లేక అభ్యంతరములు ఈ ప్రకటన వెలువడిన 30 రోజుల లోపు లిఖిత పూర్వకముగా క్రింద సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది మరియు పైన పేర్కొనబడిన వేదిక, తేది, సమయము నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణలో స్వయంగా పాల్గొని తమ అభిప్రాయములను తెలియచేయవచ్చును.

ప్రదేశం : నెల్లూరు
తేది : 16.02.2023

సం.//- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాయలం , నెల్లూరు.

కెనరా బ్యాంక్ Canara Bank
నెల్లూరు బృందావనం మెయిన్-II బ్రాంచ్ (13460),డి.నెం.15/276, బృందావనం, నెల్లూరు-524001, ఆంధ్రప్రదేశ్.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
M/s బెస్ట్ వెస్ట్ ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్లు 1. సయ్యద్ ఖయ్యుద్దీన్, తండ్రి: ఖిజారుద్దీన్ మరియు 2. సయ్యద్ జహీరుద్దీన్, తండ్రి: ఖిజారుద్దీన్.
డియర్ సర్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ M/s బెస్ట్ వెస్ట్ ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్లు 1. సయ్యద్ ఖయ్యుద్దీన్, 2. సయ్యద్ జహీరుద్దీన్ వారిని బకాయి రూ.1,79,79,366.68 (అక్షరాల ఒక కోటి డబ్బై తొమ్మిది లక్షల డబ్బై తొమ్మిది వేల మూడు వందల అరవై ఆరు రూపాయల అరవై ఎనిమిది పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, నాగమల్లితోట బ్రాంచ్ అధీకృత అధికారి 31/10/2022 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 05.01.2023న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.11.01.2023న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 31/10/2022 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.1,79,79,366.68 (అక్షరాల ఒక కోటి డబ్బై తొమ్మిది లక్షల డబ్బై తొమ్మిది వేల మూడు వందల అరవై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) అటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 01/02/2023, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4004]

REAL ESTATE
■మనుబోలు MRO ఆఫీసు దగ్గరలో హైవేకి 100 మీటర్స్ దూరంలో 100 అంకణముల రెసిడెన్షియల్ Open Plot కలదు. Price : 35,00,000/- సంప్రదించండి: 99499 21853, 63037 24464. [NA-785402]

PLOT FOR SALE
■పొట్టేపాలెం దగ్గరల్లో అం॥ 32వేలకే DTCP ప్లాట్లు, దొడ్లడైరీ దగ్గర 25,27,అం॥ DTCP ప్లాట్లు అం॥ 36వేలు మాత్రమే. NTRనగర్ దగ్గర్లో ప్లాట్లు కలవు. త్వరపడండి.సంప్ర: 90145 48485. [NA-21728]
■గొప్ప తగ్గింపు ఆఫర్. కాకుపల్లిలో నుడా Plot (20 Ank.)16లక్షలు మాత్రమే. త్వరగా బుకింగ్ చేసుకోండి. సంప్రదించండి: 99492 11140. [NA-10464]
■నెల్లూరు టౌన్‌కి దగ్గరలో ధనలక్ష్మీపురం ముత్తుకూరు రోడ్డు జెన్కో హౌసెస్ మధ్య అం॥ కేవలం 50వేలు- 80వేలు వరకు నుడా అప్రూవల్, బ్యాంక్ లోన్ సౌకర్యం స్పాట్ రిజిస్ట్రేషన్. 7661963007. [NA-21729]
■నెల్లూరు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, కోదండరామపురం,మహాలక్ష్మిగుడి వీధిలో 20అం॥లు ఖాళీ స్థలం అమ్మబడును. హరనాథపురంలో ఇండ్ల ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 76710 64006. [NA-21727]
■నెల్లూరు నారాయణ ఇంజినీరింగ్ కాలేజి NH5 దగ్గరగా DTCPనుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. మరియుV.P.Rకళ్యాణమండపందగ్గరగా,ఈనాడు ఆఫీస్ దగ్గరగా ప్లాట్లు కలవు. అం॥ 50, 25,33. సంప్రదించండి: K.V.R, సెల్: 95734 75039 [N-1226109]

TO-LET
■Spacious 2BHK at ground floor. Individual portion, East facing, Land mark: Saptagiri colony, Opposite to Elite Walk in Wine shop Mini bypass road, Nellore. Contact : 9441029241. [C-781399]

SERVICES
■ వ్యక్తిగత, వ్యాపారం, వ్యవసాయ ఆస్తి, టేకోవర్ లోన్, NPA కేసులు తక్కువ సిబిల్ స్కోర్ కూడా రుణానికి వర్తిస్తాయి. సంప్ర: 94630 26237 [T-1750]

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2282]
■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర : ✆ 96590 57777 [B-895]
■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786678]

HEALTH CARE
■బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడను. సంప్ర: 9603055647, 7995392747 [G-971]

WANTED
■ Wanted Experience PRO's Salary: 16,000/- + Dialy 250/-. Contact: 84998 16075. [NA-5357]
■ Wanted Graphic Designer: Min.2 Yrs of Exp. Should be able to work on Corel draw,Photoshop&GoodKnowledgeinDigital Marketing. Maguntalayout. 9121007007. [NA-5355]
■ Wanted Bank Field Verification Executives Atmakur Town, Podalakur Town, Udayagiri. Contact: 72888 03402, 90307 43622. [NA-5363]
■ Wanted Graduates (B.Com, B.Sc for Office Work in a Factory Near Manubolu (Ladies Frist Preference). Contact: 95027 38983. [N-1159042]
■కారు డ్రైవర్ కావలెను, బాలాజీ నగర్, నెల్లూరు, జీతం: 15,000, Time: 8.00 A.M to 8.00 P.M, Contact Cell: 9550281087. [T-4006]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781829]
■స్టేట్ బ్యాంక్ గ్రూప్ నందు ఉద్యోగ - ఉపాధి అవసరంకోసం మండలాల వారీగాస్త్రీ, పురుషులు కావలెను. పార్ట్‌టైం / ఫుల్ టైం. సంప్రదించండి: 96768 64933. [N-1226165]
■చాక్లెట్స్, బిస్కెట్స్, మిక్చర్స్, గ్రోసరి ప్రొడక్ట్స్ సేల్స్ చేయుటకు అనుభవం గల మార్కెట్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్రదించండి: 97047 94894. [N-785401]
■రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పని చేయుటకు కొంత కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన స్త్రీ కావలెను. జీతం: 10,000. అంజలి రియల్ ఎస్టేట్స్, విజయమహల్ గేట్ సెంటర్, నెల్లూరు. సంప్ర: 7207000444. [NA-21733]
■విజయకేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (చదువు-డిగ్రీ), నర్సులు (అనుభవం ఉన్నా / లేకున్నా) ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్ర:99485 45299, 99894 33567. [NA-11228]
■నెల్లూరు అక్షర ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆఫీస్ నందు పని చేయుటకు 0-3సం॥ అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, బి.టెక్, పిజీ, జీతం: 10వేలు. సంప్ర: 92465 60000. [NA-5365]
■నెల్లూరులోని బి.వి.నగర్ నందు ప్రముఖ విద్యా సంస్థలో స్కూల్ వ్యాన్ డ్రైవర్‌గా పని చేయుటకు అనుభవం గల డ్రైవర్లు కావలెను. జీతం: 12,000/-. సంప్రదించండి: 84998 16075. [NA-5362]
■ఫోటో స్టూడియో (నెల్లూరు)లో పని చేయుటకు ఫోటోషాప్‌లోఅనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వివరములకు సంప్రదించండి: 94945 47487, 93476 37765. [NA-1525]
■KTM బైక్ షోరూం నందు పని చేయుటకు 2 వీలర్ నందు అనుభవము కలిగిన బైక్ మెకానిక్స్ కావలెను. HDFC బ్యాంక్ ఎదురుగా, వేదాయపాలెం, నెల్లూరు. 70135 69269. [NA-1473]
■స్కూల్‌లోనేఉండిపని చేయుటకు ఆయా (భార్య, భర్త)కావలెను. ఫ్రీరూం కలదు. శ్రీ బాలాజీ విద్యా మందిర్,నరుకూరుగ్రామం,టి.పి.గూడూరు(మం) ,నెల్లూరు జిల్లా. సంప్రదించండి: 88858 62960. [NA-21718]
■Kakshyaniరియల్ఎస్టేట్‌కంపెనీలోమార్కెటింగ్ చేయుటకుమార్కెటింగ్ఎగ్జిక్యూటివ్స్,మార్కెటింగ్ మేనేజర్స్(M/F)కావలెను.జీతం+ఇన్సెంటివ్స్ కలదు. సంప్రదించండి: 8008676582, 8885261788. [NA-21711]
■ కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో 39 (స్త్రీ/పు ఉద్యోగ అవకాశాలు. జీ : 14వేలు +DA 6వేలు + ఫ్రీ రూం.అ:7th-డిగ్రీ,ITI,డిప్లొమా.బాలాజీనగర్,మగ్న సూపర్ మార్కెట్ ఎదురుగా, నెల్లూరు. సెల్ : 99085 66508 [L-794427]
■ ప్రముఖ YMC కం.లో జాబ్ చేయుటకు 18సం. నిండిన యువకులకు, ఉచిత శిక్షణ, అ: 10th to Anyడిగ్రీ (P/F)+ఫ్రీరూం, శిక్షణలో 12,000, శిక్షణ తరువాత 32,000 సంపాదన. 9032186841. [T-816]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q:5th- డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995374999 [HA-998]
■నెల్లూరు జిల్లా పంటపాలెం దగ్గర పామాయిల్ ఫ్యాక్టరీ నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డులు కావలెను. జీతం: 8గం॥ 26 రోజులు- 12,000. ఉచిత వసతి కలదు. MAX Security Agency. సంప్ర:77309 44033, 98663 48757. [NA-5354]
■మధుసూదన్ ఆటో ఫైనాన్స్ నందు పనిచేయుటకు అసిస్టెంట్ మేనేజర్ (జీ॥18to25వేలు)& బిజినెస్ కమ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (జీ॥10 to 15వేలు)గా అనుభవంగల వారు కావలెను. ఇంటర్వ్యూ తేది: 19.2.23. సం॥ ✆ 9298900999, 8886688944. [O-786938]
■ నెల్లూరుటౌన్, గూడూరు, బుచ్చి, ఇందుకూరుపేట, అల్లిపురం, ముత్తుకూరు & కావలి ప్రాంతాలలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ మరియు నెల్లూరు టౌన్ లేడీ టెలీకాలర్స్, టీమ్ లీడర్స్, ఆఫీస్ బాయ్, కావలెను. Ph: 9392915944, 9392915938 [HA-1001]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.